క్లుప్తంగా

పంటల సర్వేకు సహకరించాలి

కొడకండ్ల: రైతులకు మేలు చేసే విధంగా చేపడుతున్న డిజిటల్ క్రాప్ సర్వే కార్యక్రమానికి రైతులు సహకరించాలని మండల వ్యవసాయాధికారి విజయ్‌రెడ్డి కోరారు. సోమవారం మండలకేంద్ర శివారులో ఏఈఓ కొంగ నవ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేను ఆయన పరిశీలించి మాట్లాడారు.

మేరీమాత జన్మదిన వేడుకలు



దేవరుప్పుల: మండల కేంద్రంలోని బాల యేసు ఇంగ్లిష్ మీడయం హైస్కూల్‌లో మేరీమాత జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేరీమాత జన్మదిన కేక్‌ను ఫాదర్ దిలీప్‌కుమార్, జీసురాజు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం మేరీమాత జీవిత చరిత్ర తెలియజేసే విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఉపాధ్యాయులు మదన్‌మోహన్, మహేష్, కృష్ణ, అనిత, మాధవి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

సీపీఎం శిక్షణా తరగతులు



జఫర్‌గఢ్: పెట్టుబడిదారీ సమాజానికి ప్రత్యామ్నాయం సోషలిజమేనని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు పేర్కొన్నారు. తమ్మడపల్లి (జి) గ్రామంలో సీపీఎం మండల రాజకీయ శిక్షణా తరగతులు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు ఎండీ షబానా, పార్టీ మండల కార్యదర్శి గుండె బోయిన రాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాగా, శిక్షణ తరగతులకు ముందు పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రాపర్తి సోమయ్య జెండాను ఆవిష్కరించారు.

'గ్రామగ్రామాన బీజేపీ జెండా ఎగురవేయాలి'

కొడకండ్ల/బచ్చన్నపేట/చిల్పూరు: త్వరలో జరుగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో బీజేపీ గెలుపొందేలా పార్టీ శ్రేణులు కృషి చేసి పార్టీ ఎగురవేయాలని నాయకులు కోరారు. సోమవారం పలు గ్రామాల్లో పల్లెపల్లెకు బీజేపీ ఇంటింటికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోదీ సారధ్యంలో కేంద్రం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఆయా కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి చింతకింది సంతోష్ యాదవ్, దొంగరి మహేందర్, ఉప్పల మహేష్, దామెర ఆంజనేయులు, సంపత్, సద్ది సోమిరెడ్డి, బంగారు మహేష్, రాపెల్లి చక్రపాణి, గంటె ఉపేందర్ యాదవ్, బాల్నె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పసరమడ్ల ఉపాధ్యాయుడి అరుదైన ఘనత



కృష్ణ

జనగామ రూరల్: మండలంలోని పసరమడ్ల ప్రాథమికోన్నత పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు బండ కృష్ణ అరుదైన ఘనత సాధించారు. ఈమేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సీసీ ఆర్టీ (సెంటర్ ఫర్ కల్చరల్ రీసోర్సెస్ అండ్ ట్రెనింగ్) మినిస్ట్రీ ఆఫ్ కల్చర్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఢిల్లీ వారు నిర్వహిస్తున్న (నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ–ఎన్‌ఈపీ 2020) ఓరియంటేషన్‌కు తెలంగాణ వ్యాప్తంగా పది మంది ఉపాధ్యాయులను ఎంపిక చేయగా జిల్లా నుంచి కృష్ణ ఎంపికయ్యారు. ఈ నెల 8 నుంచి 27 వరకు 21 రోజుల పాటు హైదరాబా ద్‌లోని సీసీఆర్‌టీలో శిక్షణ ఇవ్వనున్నారు.

నెల్లుట్ల రమాదేవికి ఎమ్మెల్యే పల్లా అభినందనలు

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లికి చెందిన ప్రముఖ రచయిత్రి, కవయిత్రి, కాలమిస్టు నెల్లుట్ల రమాదేవి 2025 సంవత్సరానికి కాళోజీ సాహితీ పురస్కారానికి ఎంపిక కావడంపై ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఒక ప్రకటనలో ఆమెకు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. కాళోజీ సాహిత్య పురస్కారానికి రమాదేవి ఎంపిక కావడం అభినందనీయమన్నారు.

కాంగ్రెస్ నాయకుల సన్మానం..



రమాదేవిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నెల్లుట్ల రమాదేవిని ఘన్‌పూర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొలిపాక సతీష్ ఆధ్వర్యంలో నాయకులు సోమవారం ఘనంగా సన్మానించారు. మేకల మల్లేశం, మామిండ్ల శ్రీనివాస్, నీల రాములు, షేక్ జానీ, జంపాల శ్రీకాంత్, పొన్న మధు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో సంప్రోక్షణ

- చంద్రగ్రహణ శుద్ధి, అభిషేకాలు
- పోటెత్తిన భక్తులు



జనగామ: శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో పూజలు



జనగామ: శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో..



జనగామ: రామలింగేశ్వరస్వామి ఆలయంలో క్యూలో ఉన్న భక్తులు



పాలకుర్తి టౌన్: సోమేశ్వర ఆలయంలో..

జనగామ: సంపూర్ణ చంద్రగ్రహణం పురస్కరించుకుని ఈ నెల 7వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు మూసివేసిన ఆలయాలను సోమవారం తెల్లవారు జాము 4 గంటలకు తెరిచారు. ఆలయ ప్రధాన అర్చకులు, వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ సంప్రోక్షణతో పాటు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం భక్తులకు ఉదయం 5 గంటల నుంచి దర్శన భాగ్యం కలిగించారు. పట్టణ ంలోని మూలబావి హనుమత్ రామనాథ సహిత శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ప్రధానార్చకులు మోహనకృష్ణ భార్గవఆధ్వర్యంలో విశేష అభిషేక, స్నపన, సంప్రోక్షణ, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అలాగే జిల్లాలోని చిల్పూరు బుగులోని వేంకటేశ్వర, బచ్చన్నపేట కొడవటూరు సిద్దేశ్వర, జీడికల్ శ్రీ సీతారామ చంద్రస్వామి, జనగామ పట్టణంలోని బాణాపురం వేంకటేశ్వర, పాతబీటు బజారు రామలింగేశ్వర, గుండ్లగడ్డ శ్రీ ఉమామహేశ్వర, సంతోషిమాత, చెన్నకేశ్వర, బతుకమ్మకుంట విజయదుర్గామాత, తదితర ఆలయాల్లో సంప్రోక్షణ, పూజా కార్యక్రమాలు జరుగగా, భక్తులు పోటెత్తారు.

శ్రీసోమేశ్వర ఆలయంలో..

పాలకుర్తి టౌన్: సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో సంపూర్ణ చంద్ర గ్రహణం అనంతరం ఆలయ అర్చకులు గణపతి పూజ, పుణ్యాహవచనం నిర్వహించారు. ప్రధాన ఆలయం, ఉప ఆలయాలను సంప్రోక్షణ చేసిన తర్వాత భక్తులను యథావిధిగా దర్శనాలు, ఆర్జిత సేవలకు అనుమతించారు. ఈఓ సల్వాది మోహన్‌బాబు, అర్చకులు లక్ష్మన్న, డీవీఆర్‌శర్మ, అనిల్‌కుమార్, నాగరాజు, సూపరింటెండెంట్ వెంకటయ్య, భక్తులు పాల్గొన్నారు.

అభ్యంతరాలుంటే తెలియజేయాలి

కొడకండ్ల: ప్రాదేశిక ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాలు, ప్రాదేశిక నియోజకవర్గాలపై అభ్యంతారాలుంటే తెలియజేయాలని ఎంపీడీఓ నాగశేషాద్రిసూరి కోరారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో మొత్తం 28,672 మంది ఓటర్లుండగా 61 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎంపీఓ ఇందిర, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎన్నికలకు సహకరించాలి

బచ్చన్నపేట: త్వరలో నిర్వహించే స్థానిక సంస్థల ఎన్నికలకు అన్నిపార్టీల నాయకులు, కార్యకర్తలు సహకరించాలని ఎంపీడీఓ మమతాభాయ్ కోరారు. మండల కేంద్రంలోని కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎంపీఓ వెంకటమల్లికార్జున్, అన్ని పార్టీల నాయకులు పలువురు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

రఘునాథపల్లి: ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన తుది ఓటర్లు, పోలింగ్ కేంద్రాల తుది జాబితాను ఈ నెల 10న విడుదల చేస్తారని ఎంపీడీఓ గార్లపాటి శ్రీనివాసులు తెలిపారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన మండలంలోని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. సూపరింటెండెంట్ రమేష్, కాంగ్రెస్, టీడీపీ, సీపీఎం నాయకులు మేకల నరేందర్, గుగులోతు కొమురెల్లి, బొక్క రామచంద్రయ్య, గంగాపురం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అక్షరాస్యత దినోత్సవం



జనగామ రూరల్: పట్టణంలో ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు



బచ్చన్నపేట: నారాయణపురంలో మాట్లాడుతున్న మాజీ సర్పంచ్ రవీందర్‌రెడ్డి

సాక్షి నెట్‌వర్క్: అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామస్తులతో కలిసి ఉపాధ్యాయులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్య ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులను గ్రామస్తులు సన్మానించారు. ఎంఈఓలు, పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాలమహానాడు నిరసన



స్టేషన్‌ఘన్‌పూర్: నిరసన తెలుపుతున్న నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్: ఎస్సీల వర్గీకరణను అశాస్త్రీయంగా చేపట్టి మాలలు, మాల ఉపకులాలకు అన్యాయం చేశారని నిరసిస్తూ తెలంగాణ మాల మహానాడు ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట నిరసన చేపట్టి ముట్టడించారు. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల భాస్కర్ మాట్లాడారు. అనంతరం వినతిప్రతాన్ని క్యాంపు కార్యాలయ గోడకు అతికించారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్, నాయకులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణతో అన్యాయం

పాలకుర్తి టౌన్: ఎస్సీ వర్గీకరణతో మాలల ఉపకులాలకు తీరని అన్యాయం జరుగుతుందని మాలమహానాడు నియోజవర్గ ఇన్‌చార్జ్ ఎనమాల రాకేష్ అన్నారు. మండల కేంద్రంలో ఎస్సీ వర్గకరణకు వ్యతిరేకంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడిని పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం తహసీల్దార్ నాగేశ్వరచారికి వినతిపత్రం అందజేశారు. నాయకులు జక్కుల ప్రభాకర్,సునిల్,కట్ట నర్సింహ, వెంకన్న, శ్రీనివాస్,ప్రవీణ్, రవి, సునీల్, వరుణ్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


మంత్రిని కలిసిన ఎమ్మెల్యే

పాలకుర్తి టౌన్: నియోజవర్గంలోని మౌలిక వసతులు అభివృద్ధి, రహదారులు గృహనిర్మాణ పథకాలు, భూసంబంధిత సమస్యలుపై ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సోమవారం హైదరాబాద్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు.

గ్రామాల్లో వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయండి

పాలకుర్తి నియోజవకర్గంలో పలు గ్రామాల్లో తాగునీటి సమస్యలు ఎదురవుతున్న నేపథ్యంలో ప్రజల ఆరోగ్య రక్షణకు వాటర్ ప్లాంట్లు మంజూరు చేయాలని సోమవారం బాలవికాస ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరిరెడ్డిని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి కోరారు.

వాషింగ్ మిషన్ అందజేత



జనగామ: మండలంలోని శామీర్‌పేట శివారు రుద్రమదేవి వృద్ధాశ్రమానికి భవ్య ఫౌండేషన్ చైర్మన్ కర్ణాకర్ ఆధ్వర్యంలో సోమవారం వాషింగ్ మిషన్ అందించారు. ఆకుల వేణుగోపాల్, రుద్రమదేవి ఓల్డ్ ఏజ్ హోమ్ ఇన్‌చార్జ్ సుంకరి దేవేందర్ ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

జఫర్‌గఢ్: గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలు పరిష్కరించాలని బీజేపీ నాయకులు కోరారు. ఈ మేరకు బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ రాజేష్‌రెడ్డికి సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు.

ఇప్పగూడెంలో..

స్టేషన్‌ఘన్‌పూర్: ఇప్పగూడెం గ్రామంలో రోడ్లు, డ్రెయినేజీలు తదితర మౌలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సీపీఎం ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి జీపీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు.

తాగునీటి సమస్య..

లింగాలఘణపురం: జీడికల్ అంబేద్కర్‌నగర్‌లో తాగునీటి సమస్యను పరిష్కరించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు దేవదానం డిమాండ్ చేశారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపై సోమవారం పంచాయతీ కార్యాలయం వద్ద కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చేశారు.

బాలల హక్కుల చట్టాలపై అవగాహన ర్యాలీ

లింగాలఘణపురం: క్లాం గ్రామంలోని ఉన్నత పాఠశాలలో సోమవారం చైల్డ్ హెల్ప్‌లైన్–1098 జనగామ, స్కోప్ స్వచ్ఛం సంస్థ ఆధ్వర్యంలో బాలల హక్కులు, చట్టాలపై అవగాహనపై గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

హామీలను నెరవేర్చాలి

పాలకుర్తి టౌన్: తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అర్హత కమిటీ చైర్మన్ గుగులోత్ దేవ్‌సింగ్(రాములునాయక్), నియోజకవర్గ కన్వీనర్ సంగి వెంకన్న కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.

పింఛన్లు పెంచి ఇవ్వాలి

బచ్చన్నపేట: ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ రెడ్డి పింఛన్లు పెంచి ఇస్తామని చేసిన హామీని నెరవేర్చాలని ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ పాకాల కుమారస్వామి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

పరామర్శ



నర్మెట: మండల కేంద్రానికి చెందిన పింగిళి కృష్ణా రెడ్డి (70) అనారోగ్యంతో శనివారం రాత్రి మృతిచెందాడు. కాగా, విషయం తెలుసుకున్న డీసీసీ ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి సోమవారం మృతుడికి నివాళులర్పించి కుటంబ సభ్యులను పరామర్శించారు.

క్లస్టర్ల వారీగా యూరియా పంపిణీ

బచ్చన్నపేట: మండలంలోని అన్ని క్లస్టర్ల వారీగా యూరియాను పంపిణీ చేస్తున్నామని మండల వ్యవసాయ అధికారి విద్యాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ సొసైటీలోని యూరియా బస్తాలను పరిశీలించి మాట్లాడారు.

సాగునీరు అందించిన ఘనత కాంగ్రెస్‌దే

- తుంగతుర్తి ఎమ్మెల్యే సామేల్



గోదావరి జలాలు విడుదల చేస్తున్న తుంగతుర్తి ఎమ్మెల్యే సామేల్

కొడకండ్ల: దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించాక కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులు ఇప్పటికీ చెక్కుచెదరకుండా నాణ్యతగా ఉన్నాయని, వాటి ద్వారా లక్షలాది ఎకరాలకు సాగు నీరు అందించిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని బయ్యన్నవాగు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ద్వారా సూర్యాపేట జిల్లాకు గోదావరి జలాలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యేను స్థానిక నాయకులు సన్మానించారు. ఈఈ సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు రాజేష్‌నాయక్, పట్టణ అధ్యక్షుడు రవీందర్, యాకేష్‌యాదవ్, భిక్షపతి, గఫూర్, అనీల్, వీర్యానాయక్, వెంకట్రాం, సతీష్‌గౌడ్, ఈదయ్య తదితరులు పాల్గొన్నారు.

లంబాడీలపై కుట్రలను తిప్పికొట్టాలి



నినాదాలు చేస్తున్న జేఏసీ బాధ్యులు



మాట్లాడుతున్న భిక్షపతినాయక్

- లంబాడీ రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ కన్వీనర్ రమేష్‌నాయక్

స్టేషన్‌ఘన్‌పూర్: ఎస్టీ రిజర్వేషన్లలో లంబాడీలపై జరుగుతున్న కుట్రలను రాజ్యాంగబద్ధంగా తిప్పికొట్టేందుకు లంబాడీలు ఐక్య పోరాటాలు చేయాలని లంబాడీ రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ కన్వీనర్ మాలోత్ రమేష్‌నాయక్ అన్నారు. లంబాడ రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో స్టేషన్‌ఘన్‌పూర్, చిల్పూరు మండలాలకు చెందిన లంబాడీ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీని నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. అనంతరం రమేష్‌నాయక్ మాట్లాడారు. మాజీ ఎంపీ బాబురావు, భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావు లంబాడీల రిజర్వేషన్లపై కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. జేఏసీ నాయకులు గుగులోతు మధునాయక్, భూక్య స్వామినాయక్, సుందర్‌నాయక్, మాలోతు శ్రీను, నాగేందర్‌నాయక్, హరన్ పాల్గొన్నారు.

శాంతి ర్యాలీని జయప్రదం చేయాలి

రఘునాథపల్లి/నర్మెట/తరిగొప్పుల: లంబాడీల హక్కుల పరిరక్షణ కోసం వరంగల్‌లో ఎల్‌జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టనున్న శాంతి ర్యాలీని జయప్రదం చేయాలని జిల్లా లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బానోత్ భిక్షపతినాయక్ పిలుపునిచ్చారు. సోమవారం రఘునాథపల్లి, నర్మెట, తరిగొప్పులలో ముఖ్యనాకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నాయకులు కొర్ర రాజేందర్‌నాయక్, మూడ్ తిరుపతినాయక్, కొర్ర శంకర్, సేవ్యానాయక్, మల్లేష్‌నాయక్, తేజావత్ గోవర్ధన్, భూక్య జయరాం, ధరావత్ రాజు, కొర్ర రాజేందర్, కొర్ర రాజేందర్ నాయక్ పాల్గొన్నారు.

లంబాడీల జోలికి వస్తే సహించేది లేదు

పాలకుర్తి టౌన్: బంజారాలను ఎస్టీ జాబితా నుంచి తొలగిస్తే చూస్తూ ఊరుకోమని లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ నాయకుడు బానోత్ మహేందర్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. భుక్య శ్రీనునాయక్, ధరావత్ జై సింగ్, గుగులోతు వీరేష్, లాకవత్ సురేష్, వెంకట్ నాయక్, బోడు రాజు, చత్రునాయక్, అంజన్న పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి



రఘునాథపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు పిలుపు నిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో ఏదునూరి భరత్ అధ్యక్షతన జరిగిన సోషల్ మీడియా వారియర్స్ సమావేశానికి ఆయన జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డితో కలిసి పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి చేస్తున్న అభివృద్ధితో పాటు, ప్రభుత్వ పథకాలు ప్రజలకు వెంట వెంటనే తెలిసేలా సోషల్ మీడియా వారియర్స్ కీలకంగా పని చేయాలన్నారు. మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, మాజీ జెడ్పీటీసీ బొల్లం అజయ్, పీఏసీఎస్ చైర్మన్ అయిత జయరాములు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



నర్మెట: అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులతో ఎంపీడీఓ, ఎంఈఓ, హెచ్‌ఎంలు



పాలకుర్తి టౌన్: సన్మానం పొందిన ఉపాధ్యాయులతో తహసీల్దార్, ఎంపీడీఓ

నర్మెట: మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సోమవారం అవార్డులను ప్రదానం చేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఎంఈఓ మడిపల్లి ఐలయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీఓ బోడపాటి అరవింద్ చౌదరి మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది వారికి ఉజ్వల భవిష్యత్‌ను అందించేది గురువులు మాత్రమేనని తెలిపారు. ఈ సందర్భంగా 14 మందికి అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎంలు వేణు, గోపాల్ రెడ్డి, కీర్తి రమేష్, వివిధ సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

పాలకుర్తి టౌన్: మండల కేంద్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 23 మంది ఉపాధ్యాయులను మండల స్థాయిలో సోమవారం ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఎంఈఓ పోతుగంటి నర్సయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో తహసీల్దార్ నాగేశ్వర్ రావు, ఎంపీడీఓ రవీందర్ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృతి సమాజ నిర్మాణానికి పునాది వంటిదని, భావితరాలను తీర్చిదిద్దే కర్తవ్య బాధ్యత ఉపాధ్యాయులదేనని పేర్కొన్నారు. హెచ్‌ఎం శోభారాణి పాల్గొన్నారు. జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యలలో పాలకుర్తి మండలం నుంచి ఇమ్మడి అశోక్, బొగ్గారపు శ్రీనివాస్, తమ్మి దీలిఫ్‌కుమార్‌ను సన్మానించారు. మండలంలోని లక్ష్మీనారాయణపురం ప్రాథమిక పాఠశాలలో మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో మాల్యాల పర్శరాములు సరిత ఆధ్వర్యంలో హెచ్‌ఎం ఎండీ పాషా, ఎండీ షరీఫ్, కృష్ణవేణిలను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

బచ్చన్నపేట: విద్యార్థులను మహోన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దేది కేవలం ఉపాధ్యాయులేనని ఎంఈఓ ఇర్రి వెంకట్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎస్వీ గార్డెన్‌లో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలను పెంపొందించాలి

లింగాలఘణపురం: నేటి పరిస్థితుల నేపథ్యంలో ఉపాధ్యాయులంతా విద్యా ప్రమాణాలను పెంపొందించడంతో పాటు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను కూడా పెంచాలని ఎంఈఓ విష్ణుమూర్తి కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడారు. తహసీల్దార్ రవీందర్, ఎంపీడీఓ రఘురామకృష్ణ, కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు రవీందర్, విద్యారాణి, మల్లికార్జున్, బీకోజీ, లక్ష్మణ్, మహిపాల్‌రెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం


పాఠశాలల ప్రామాణికత కోసం పాటుపడండి

దేవరుప్పుల: ప్రభుత్వ పాఠశాలల ప్రామాణికం కోసం ఉపాధ్యాయులు పాటుపడాలని మండల విద్యాధికారి జి.కళావతి సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని కామారెడ్డిగూడెం హైస్కూల్‌లో స్వచ్ఛ వవం–హరిత విద్యాలయ రేటింగ్ ద్వారా పాఠశాలల నాణ్యతకు గ్రేడింగ్ సాధనపై 49 పాఠశాల ఉపాధ్యాయులకు ఒక్క రోజు శిక్షణ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుదారు.

సాదాబైనామా దరఖాస్తుల స్వీకరణ

దేవరుప్పుల: వ్యవసాయ భూమి కబ్జా ఉండి పలు కారణాలచే పట్టాదారు పుస్తకాలు రాని రైతాంగం కోసం సాదాబైనామా దరఖాస్తుల స్వీకరణ, పరిష్కారంపై కోర్టు క్లియరెన్స్ రావడంతో వాటి ప్రతుల సేకరణ కోసం మరోసారి తహసీల్ కార్యాలయం లబ్ధిదారులతో కోలహలంగా మారింది. ఈ విషయమై తహసీల్దార్ అండాలు మాట్లాడుతూ మండలంలో సుమారు 1,650 మంది దరఖాస్తుల సంబంధించి సరైన ధ్రువీకరణ పత్రాలను నూతన సర్వేయర్ల ద్వారా సేకరించే ప్రక్రియ కొనసాగుతుందని, ఇందుకు సదరు రైతులు సత్వరమే సహకరించాలని సూచించారు.

ఘనంగా స్వయం పరిపాలన




రఘునాథపల్లి: మండలంలోని వెల్ది ఆదర్శ పాఠశాలలో సోమవారం విద్యార్థులు ఘనంగా స్వయం పాలన దినోత్సవం నిర్వహించుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి ఉత్సహంగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. సమర్థవంతగా విధులు నిర్వహించి ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎంఈఓ రఘునందన్‌రెడ్డి మాట్లాడారు. ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన ఆంగ్ల ఉపాధ్యాయుడు గణేష్ కందగట్లను ఎంఈఓతో పాటు, ఉపాధ్యాయులు సత్కరించారు.

కమిటీ ఎన్నిక

రఘునాథపల్లి: కేంద్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు సోమవారం మండల కేంద్రంలో సమావేశమై సంక్షేమ సంఘం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా గుండ వెంకటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జి.మల్లయ్య, ఉపాధ్యక్షులుగా యం యాదగిరి, ఎండి అఫ్జల్, యం కిష్టయ్య, కార్యదర్శి తాళ్లపల్లి నరహరి, సహాయ కార్యదర్శులు యం యాదయ్య, ఎస్ యాదయ్య, యాదగిరి, కోశాధికారి మర్కాల చంద్రారెడ్డి, సహాయ కోశాదికారిగా గూడ వెంకటనారాయణ, కార్యవర్గ సభ్యులుగా టి రాములు, పి చంద్రయ్య, టి భాస్కర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

వస్త్ర వ్యాపారుల సంఘం పట్టణ కమిటీ అధ్యక్షుడిగా కనకయ్య



పాలకుర్తి టౌన్: పాలకుర్తి పట్టణ వస్త్ర వ్యాపారుల సంఘం అధ్యక్షుడిగా కనుకుంట్ల కన్నయ్య, ప్రధాన కార్యదర్శిగా కూరపాటి సుదర్శన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం మండల కేంద్రంలో ఆ సంఘం సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా అల్లాడి వెంకటేశ్వర్లు, కోశాధికారిగా రాపాక సోమన్న, కార్యవర్గ సభ్యులుగా రాపాక ఉపేందర్, శీల చంద్రశేఖర్, దేవసాని కృపాకర్, అల్లాడి మహేష్, ఈత శ్రీనివాస్, తమ్మి రమేష్, రాపాక వినయ్, రాజేష్, దేవసాని సత్యనారాయణ, చిలుకమారి రమేష్, సంతోష్ అమరావతి సందీప్, చేతన్, వెంకి ఎన్నికయ్యారు.

యూరియా కొరతను తీర్చాలి

లింగాలఘణపురం: గ్రామాల్లో వ్యవసాయం చేస్తున్న రైతులకు ప్రభుత్వం వెంటనే యూరియా కొరతను తీర్చాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ సాయుధ రైతాంగ సాయుధ పోరాట అమర వీరుల వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో సోమవారం పార్టీ జెండాను మండల కార్యదర్శి కరుణాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కనకారెడ్డి మాట్లాడారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

జనగామ రూరల్: పట్టణంలోని పేకాట స్థావరంపై పోలీసులు దాడిచేసి పేకాటరాయుళ్లను సోమవారం అరెస్టు చేశారు. ఎస్సై రాజన్ బాబు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని బాలాజీ నగర్‌లో విజయ లాడ్జ్‌లో నమ్మదగిన సమాచారం మేరకు పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు ఎస్సై రాజన్ బాబు పోలీస్ సిబ్బంది సోదాలు నిర్వహించి పేకాట ఆడుతున్న జంగం చంద్రశేఖర్, కొనదొడ్డి జయరాములు, మహమ్మద్ మౌలానా, బీలూరి శివరాములు, పటోళ్ల సతీష్‌ను అరెస్టు చేసి వారి వద్ద ఉన్న 20,070 నగదు, ఆరు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

11న సీతాఫలాల వేలం

బచ్చన్నపేట: మన్‌సాన్‌పల్లి గ్రామంలో ఫారెస్ట్ భూమిలోని సీతాఫలాలకు ఈ నెల 11న వేలం నిర్వహించనున్నట్లు ఫారెస్ట్ రేంజ్ అధికారి కొండల్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సీతాఫలాల వేలంలో పాల్గొనే వారు రూ.10 వేలు డిపాజిట్ చెల్లించి పాల్గొనాలని అన్నారు.

రోడ్డు ప్రమాదంలో నాయబ్ తహసీల్దార్, ఆర్ఐకి గాయాలు

జనగామ: జనగామ మండలంలోని సిద్దిపేట ప్రధాన రహదారి పెద్దపహాడ్ స్టేజీ పెట్రోలు బంకు సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బచ్చన్నపేట నాయబ్ తహసీల్దార్ సుంచు శంకర్, ఆర్ఐ ఎండీ మునావర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. విధి నిర్వహణలో భాగంగా ఇద్దరు బైక్‌పై బచ్చన్నపేటకు వెళ్తున్న క్రమంలో ఓ లారీ టర్న్ అవుతున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. డ్రైవింగ్ చేస్తున్న మునావర్ హెల్మెట్ ఉండడంతో తీవ్ర గాయాలతో తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకోగా, నాయబ్ తహసీల్దార్ కుడి కాలు విరిగింది. జనగామ మాజీ మునిసిపల్ కో ఆప్షన్ సభ్యులు మసిఉర్ రెహమాన్, మాజీ కౌన్సిలర్ మల్లవరపు అరవింద్‌రెడ్డి సమాచారం మేరకు బచ్చన్నపేట ఎస్సై హమీద్ ఘటన స్థలికి వచ్చి ఇద్దరిని తన వాహనంలో జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు. డాక్టర్, కల్నల్ భిక్షపతి పర్యవేక్షణలో ఇద్దరికి వైద్య పరీక్షలు చేసి, శంకర్‌కు శస్త్ర చికిత్స కోసం వరంగల్ రెఫర్ చేశారు.